నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 22 నవంబరు 2024 | పేజీలు 8






చిచ్చురేపుతున్న

# సీతారాముల ఆలయ నిర్మాణం




నిర్మాణంలో ఉన్న సీతా రాముల ఆలయ దృశ్యం

పంచాయతీ ఆస్తుల పై

# రహస్య విచారణ




- ఆక్రమణకు గురైన సుమారు రూ. 80 లక్షల విలువైన స్థలం పై విచారణ
- అత్యంత గోప్యంగా ఫిర్యాదుదారునితో మంతనాలు
- రూ. 80 లక్షలు విలువ గల స్థలం ఆక్రమణ పై కలెక్టర్‌కు ఫిర్యాదు
- స్థానిక మండల అధికారి పై మీ కోసంలో ఫిర్యాదు
- యక్ష ప్రశ్నలతో ఇంక్ ఫ్రెష్,బెస్ లేదంటూ ఫిర్యాదిదారునికి వేధింపులు

2లో

# నెక్లెస్ కొనిస్తేనే ప్రమోషన్..!

- ప్రమోషన్ కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వేధింపులకు గురి చేస్తున్నారు..
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలను సైతం పట్టించుకోని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు
- జిల్లా కలెక్టర్, డీఆర్‌ఓ పిలిచినా రాని వైనం..
- డీఆర్‌ఓ సమక్షంలోనే డీఎంహెచ్‌ఓ సూపరింటెండెంట్ పై ఆగ్రహం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో ప్రమోషన్ కావాలంటే గోల్డ్ నెక్లెస్ కొనివ్వాలట. లేకుంటే వికలాంగుల కోటాలో ప్రమోషన్ సైతం సర్వీస్ రూల్స్ అడ్డువస్తాయట. ఇది ఎవరో చెప్పింది కాదు. సాక్షాత్తు ఓ బాధితురాలు జిల్లా రెవెన్యూ అధికారి

మిగతా 2లో



వాగ్వివాదానికి దిగిన పార్వతీభాయి, దళిత సంఘం నాయకుడు







సూర్య

శుక్రవారం | 22 నవంబరు 2024

# నెక్లెస్ కొనిస్తేనే ప్రమోషన్..!

(మొదటి పేజి తరువాయి)



డీఆర్‌వో సమక్షంలో కంటతడి పెడుతున్న పార్వతిభాయి

వెంకటనారాయణమ్మ ఎదుట వ్యక్తం చేసిన ఆవేదన. వికలాంగుల కోటాలో ప్రమోషన్ రావాలంటే నెక్లెస్ కొనిస్తే ప్రమోషన్ ఇస్తామని, లేని పక్షంలో సర్వీస్ రూల్స్ ప్రకారం ఇవ్వడం జరగదని, మూడేళ్లుగా తనను వేధిస్తున్నారని, తనకు న్యాయం చేయాలని ఓ బాధితురాలు కంటతడి పెట్టారు. సాక్షాత్తు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఇచ్చిన ఆదేశాలను సైతం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, జిల్లా కలెక్టర్ సైతం సమస్యను పరిష్కరించాలని, తనను కావాలని ఆదేశించినప్పటికీ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్న డీఎంహెచ్‌వో సిబ్బంది తీరుపై బాధితురాలు పార్వతిభాయి గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. కర్నూలు నగరానికి చెందిన 2012 సంవత్సరంలో వికలాంగుల కోటాలో వైద్య శాఖలో ఉద్యోగం వచ్చింది. మొదట ఈఎస్ఐ శాఖలో పని చేసిన ఆమె డీఎంహెచ్‌వో శాఖలో ఫిమేల్ నర్సింగ్ ఆర్టిలరీ పోస్టులో విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఆమెకు గత మూడు సంవత్సరాల క్రితం ఆ శాఖలో ప్రమోషన్లలో వికలాంగుల కోటాలో 4శాతం పోస్టులను ఫిల్ చేయాల్సి ఉంది. ఇందులో పార్వతిభాయిని జూనియర్ అసిస్టెంట్ పోస్టు రావాల్సి ఉంది. ఆమెకు ప్రమోషన్ ఇవ్వాలంటే రూ.3లక్షలు నగదు లేదా తాను కోరుకున్న గోల్డ్ నెక్లెస్ కాని ఇప్పించాలని డీఎంహెచ్‌వో కార్యాలయ అధికారులు మూడేళ్ల నుంచి పదోన్నతి కల్పించకుండా తిప్పుకుంటున్నారని ఆమె ఆరోపించారు. అలాగే పార్వతిభాయి కుమార్తె ప్రీతిభాయిని 2017లో అనుమానస్పద స్థితిలో హత్యకు గురైన సంఘటన సైతం ఆమెకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలో దక్కాల్సిన పరిహారం సైత అందలేదన్న విమర్శలున్నాయి. ఈ అంశాలన్నింటిపై ప్రజా సంఘాల నాయకులతో కలిసి గత నెల క్రితం రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దృష్టి తీసుకెళ్లారు. దీంతో డిప్యూటీ సీఎం జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషకు పార్వతిభాయికి రావాల్సిన పరిహారం, ప్రమోషన్ విషయంలో న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ గత 15రోజుల క్రితం జిల్లా రెవెన్యూ అధికారికి విచారణ జరపాలని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని డీఎంహెచ్‌వో ఏవో అరుణకుమారి, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ సంపత్‌లను సంబంధిత ఫైల్స్ తీసుకరావాలని ఆదేశించినప్పటికీ డీఎంహెచ్‌వో అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. గురువారం డీఆర్‌వో వద్దకు సూపరింటెండెంట్ శ్రీనివాసులు రావడంతో అక్కడ విచారణ జరుపుతున్న సందర్భంలో బాధితురాలు పార్వతిభాయి, దళిత సంఘం నాయకుడు బాలసుందరం, జనసేన నాయకులు హర్షద్‌ల సమక్షంలో సర్వీస్ రూల్స్ ప్రకారం ప్రమోషన్ ఇవ్వడం కుదరదని చెప్పడంతో వారి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. డీఎంహెచ్‌వో సిబ్బంది విచారణకు సరైన ఫైళ్లను తీసుకరాకపోవడంపై బాధితురాలు ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనకు ప్రమోషన్ ఇవ్వాలంటే డీఎంహెచ్‌వో అధికారులు రూ.3లక్షల నగదు కాని గోల్డ్ నెక్లెస్ డిమాండ్ చేస్తున్నారని డీఆర్‌వో సమక్షంలో పార్వతిభాయి కన్నీటిపర్యంతమయ్యారు. విచారణకు ఏవో అరుణకుమారి, సీనియర్ అసిస్టెంట్లు సంపత్‌లు ఎందుకు హాజరుకాలేదని డీఆర్‌వో వెంకటనారాయణమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం డీఎంహెచ్‌వోకు ఫోన్ చేసి పార్వతిభాయి పదోన్నతి విషయంలో మీ శాఖ సిబ్బంది ఎందుకు సహకరించడం లేదని, 10రోజుల నుంచి విచారణకు రావాలని పిలుస్తున్నా ఎందుకు స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మీరు విచారణకు రమని చెబితే, ఆ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అసహనం వ్యక్తం చేశారు.

# త్రుటిలో తప్పిన ప్రమాదం

-చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడిన వైనం - గోడ కూలీ, విరిగిన విద్యుత్ స్తంభం



చెట్టు విరిగి గోడపై పడిన దృశ్యం,



విద్యుత్ తీగల పై విరిగి పడిన భారీ వృక్షం

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని వ్యవసాయకార్యాలయం ఆవరణంలో ఉన్న భారీ వృక్షం ప్రమాదవశాత్తు కూలీ గోడ పై పడి అది కూలిపోయింది. అలాగే కూలీలన వృక్షం విద స్వాత్ వైర్ల పై పడటంతో తీగలు తెగిపోగా స్తంభం సైతం నేలకొరిగింది. విద్యుత్ వైర్లలో విద్యుత్ ఉన్నప్పటికి ఏలాంటి ప్రమాదం జరగలేదు. ఇంతో ఆ కాలనీ వాసులు ఊపిరి పీల పకున్నారు. గ్రామంలోని బీసీ కాలనీలో గత 70 ఏళ్ల క్రితం టీబీపీ అధికారులు ఇక్కడ ఉద్యోగులు ఉండేందుకు క్వాటర్స్ కట్టించారు. అయితే గత 20 ఏళ్లుగా ఆ గృహాలు శిథిలావస్థలకు చేరుకున్నాయి. వీటి గురించి అధికారులు ఎవ్వరు పట్టించుకోలేదు. అయినప్పటికి ఈ శిథిలావస్థ భవనములలోనే వ్యవసాయకార్యాలయం, తహసీల్దార్, ఇరిగేషన్ కార్యయాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగుతున్న భవనాలనైన మర్మత్తులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# బి.సి రాజారెడ్డిని కలిసిన ఇంఛార్జీ సబ్ రిజిస్ట్రార్



బి.సి రాజారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె సబ్ రిజిష్టార్ కార్యాలయంలో ఇంచార్జి సబ్ రిజిష్టార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు గురువారంనాడు బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవుకు ఇంచార్జి రిజిష్టార్ రాముడు, డాక్యూమెంట్ రైటర్ రామకృష్ణయ్య, రిజిష్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతావనికి వన్నె తెచ్చిన మహనీయుడు సివి.రామన్



సివి.రామన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం

**డోన్, మేజర్‌న్యూస్ః** ప్రపంచ వ్యాప్తంగా భారతావనికి వన్నెతెచ్చిన మహనీయుడు చంద్రశేఖర వెంకట రామన్ అని సీనియర్ ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, వెంకటరమణలు అన్నారు. సివి.రామన్ వర్ధింతిని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పద్మావతమ్మ ఆధ్యక్షతన సర్ సివి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ సివి.రామన్ తమిళనాడులోని తిరుచిరాపల్లిలో 1988లో జర్మించి, 12వ ఏటా మెట్రిక్యులేషన్ పూర్తి చేసి, 18వ ఏటా కాంతికి సంబందించిన వ్యాసం ప్రచురించారన్నారు. ఆ తరువాత కాంతి విక్షేపణంపై పరిశోధన చేశాడని, సముద్రపు నీటిపై సూర్యకాంతి పడినప్పుడు ఆ కాంతిలోని నీలం రంగు ఎక్కువగా పరిక్షేపం చెంది మన కంటిని చేరడం వల్ల సముద్రం నీలంగా కనిపిస్తుందని కనుగొన్నారన్నారు. దీని ఫలితంగా 1930లో నోబెల్ బహుమతి పొందిన తొలి శాస్త్రవేత్తగా గుర్తింపు వచ్చిందని, 1954 లో భారత ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్నతో సత్కరించిందన్నారు. రామన్ పరిశోదన ఫలితంగానే ఫిబ్రవరి 28వ తేదిన జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకటలక్ష్మి, అల్లిపీరా, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్‌రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, శివన్న,ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, దేవేంద్రప్ప, భానుప్రకాశ్‌రెడ్డి, భారతి, లక్ష్మిప్రభావతి, హుస్సేన్‌భాను, ప్రసాద్, మహేష్, అల్లిపీరాలు పాల్గొన్నారు.

# నాణ్యతతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసి ప్రారంభించిన సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి 35సంవత్సరాల పాటు మన్నికగా ఉండేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రగతిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఈఈలు నాగరాజు, రఘురామిరెడ్డి, డీఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే నేపథ్యంలో ప్రారంభించిన సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి 35సంవత్సరాల పాటు మన్నికగా ఉండి గ్రామస్తులు మెచ్చుకొనే రీతిలో నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో కలిపి వచ్చే వారానికి 250సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్ధేశించారు. జిల్లాలో 1023 సీసీ రోడ్ల నిర్మాణాలను గాను 842 గ్రౌండింగ్ కాగా 132 పూర్తి చేశామని వచ్చే వారానికి ప్రగతి కనబడాలన్నారు. సంక్రాంతి పండుగలోపు సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. పాణ్యం, బేతంచెర్ల మండలాలు గ్రౌండింగ్, కంప్లీషన్‌లో వెనుకబడి ఉన్నాయన్నారు. చేపపట్టిన నిర్మాణ పనుల క్షేత్రస్థాయిలో చక్కగా కనబడుతున్నాయని మరింత వేగవంతం చేసి నిర్ధేశిత గడువులోగా సీసీ రోడ్ల నిర్మా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# పంచాయతీ ఆస్తుల పై రహస్య విచారణ

**వెల్దుర్తి , మేజర్ న్యూస్ :** వెల్దుర్తి గ్రామ పంచాయతీకి చెందిన సుమారు. 80 లక్షలు విలువ గల పంచాయతీ స్థలం ఆక్రమణకు గురైంది అని పట్టణానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు పై మండల పరిషత్ కార్యాలయంలో రహస్య విచారణ జరిపినట్లు సమాచారం. ఈ విచారణలో కర్నూల్ జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి మండల పరిషత్ కార్యాలయం అధికారులు, గతంలో ఇక్కడ పని చేసిన గ్రామపంచాయతీ సిబ్బంది ఫిర్యాదుదారుడు పాల్గొన్నట్లు సమాచారం. స్థానిక అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదని ప్రభుత్వ ఆస్తులను రక్షించాలిసిన అధికారులే అక్రమాదారులకు సహకరించడం పాటు ఫిర్యాదు దారునితో మాట్లాడుతూ అక్కడ ఇంకా పాతగా ఉంది ఇక్కడ ఫ్రెష్‌గా ఉంది మీదగ్గర ఇంకా ఏమైనా ఉన్నాయా, బేస్ సరిగా లేదు అంటూ రకరకాల యాక్ష ప్రశ్నలు వేస్తూ మానసిక క్షోభ కు గురి చేస్తూ ఫిర్యాదుని నిరుగారుస్తున్నాడని ఫిర్యాదుదారుడు తెలిపారు. ఈ మండల అధికారి ప్రభుత్వ ఆస్తులను కాపాడటం కంటే అక్రమార్కులకు సహాయం చేయడంలో ఎక్కువ శ్రద్ద చూపే పెడుతున్నాడని విమర్శించారు. ఇలాంటి చిత్ర విచిత్ర మైన అధికారిని మండల వ్యవస్థ ఏర్పాటైనప్పటి నుండి చూడలేదని ఫిర్యాదు దారుడు తన ఆవేదన వెలిబుచ్చారు. పంచాయతీ ఆస్తులను ఆక్రమణకు గురి కాకుండా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు Go. Ms.No.188,తేది:-21.07.2011 ను విడుదల చేస్తు 9 మంది జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ చైర్మన్‌గా, జాయింట్ కలెక్టర్, జిల్లా , రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ, నీటిపారుదల శాఖ ఎస్ ఈ, పంచాయతి రాజ్ శాఖ ఎస్ ఈ,అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే-ల్యాండ్ రికార్డ్స్,అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ మరియు జిల్లా పంచాయతీ అధికారి కన్వీనర్‌గా హైపవర్ కమిటీని ఏర్పాటు చేస్తు ప్రతి మూడు నెలకు ఒకమారు కమిటి సమావేశం అయిన జిల్లా పంకాహ్యతి ల పరిధిలో ఏమనిన ఆక్రమణలు జరిగి వుంటే వాటి పై చర్చించి తగు చర్యలు తీసుకోని తిరిగి సదరు ఆస్తులను పంచాయతి కి చెందేటట్లు చర్యలు తీసుకోవాలని హైపవర్ కమిటి ఏర్పాటు చేసిందని ,తాను ఆక్రమణ స్థలం పై జిల్లా హైపవర్ కమిటి కి ఫిర్యాది చేసినట్లు లక్ష్మన్న తెల్పినాడు. అందులో బాగంగానే నేడు మండల పరిషత్ కార్యాలయం లో ఫిర్యాది దారుడైన నన్ని పిలిచి ఆక్రమణకు గురిన్ స్థలం గురించి వివరాలు అడిగారని అలాగే గతం లో పంచాయతి కార్యదర్శిగా అవినీతికి పాల్పడి రకరకాలుగా ఆర్.టి.ఐ. కింద తాను ఇచ్చిన సమాచారం పై కుడా నిర్లక్ష్యంగా మాట్లాడుతూ, పంచాయతి స్థలంను ఆక్రమణ దారుల నుండి స్వాదినం చేసుకుండగా ఆక్రమణ దారుడికి అనుకూలంగా వ్యవహరించిన గత వెల్దుర్తి పంచాయతీ కార్యదర్శి పై మరియు అవినీతి కార్యదర్శికి అనుకూలంగా తన యక్ష ప్రశ్నలతో ఆక్రమణదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ప్రస్తుత ఇంచార్జ్ కార్యదర్శి పై అలాగే వీరిద్దరి పై హైపవర్ కమిటి చైర్మెన్ అయిన జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాది దారుడు తెలిపారు. పంచాయతి ఆస్తులను రక్షించాల్సిన పంచాయతి అధికారులే ఆక్రమణదారులకు సహకరించడం ఆంధ్ర రాష్ట్రంలో ఏజిల్లా ఏ మండలంలో జరిగి ఉండదని ఇలాంటి అధికారుల వ్యవహార శైలి వాళ్ళ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ప్రభుత్వం పైన ప్రజలకు విశ్వాసం పోతుందని ఫిర్యాది దారుడు లక్ష్మన్న తెలిపారు.

# టంగుటూరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారంనాడు జిల్లా మలేరియా మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కామేశ్వరరావు తనిఖీ చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబుకు సంబంధించిన రికార్డులను పరిశీలించి మలేరియా, డెంగ్యు పరీక్షలు పకడ్బందీగా జరపాలని మరియు ఫార్మసికి సంబంధించిన ఒపి రికార్డును పరిశీలించారు. జిల్లా మలేరియా ప్రోగ్రామ్ ఆఫీసర్ కామేశ్వరరావు టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శివశంకరుడు గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ఎన్.సి.డి.సి.డి 3.0 సర్వేను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ.ఒ రత్నాచారి, ల్యాబ్ టెక్నీషియన్ హసీనా, స్టాఫ్ నర్సులు ప్రభావతి, శివ, తులసి, ఎం.ఎల్.హెచ్.పి అరుణ తదితరులు పాల్గొన్నారు.



# చట్టసభలో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ శంఖారావం వనమహోత్సవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి
- బీసీ సంఘం నాయకులు రమేష్ యాదవ్



వాల్ పోస్టర్లను విడుదల చేయాలి

**ఆదోని, మేజర్ న్యూస్:** చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ శంఖారావం వనమహోత్సవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని బీసీ సంఘం నాయకులు రమేష్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. బీసీ కుల సంఘాలను చైతన్య పర్చాలన్నారు. ఈనెల 23న కర్నూలులోని ఆదర్శ విద్యా జూనియర్ కళాశాలలో జరిగే బీసీ శంఖారావం వనభోజన మహోత్సవ రాష్ట్ర మహాసభకు అధిక సంఖ్యలో బీసీలు తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. అనంతరం వనమహోత్సవ వాల్ పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రామకృష్ణుడు, సురేంద్ర నాయుడు, బీసీ ఫెడరేషన్ నాయకులు దస్తగిరి నాయుడు, , కృష్ణప్ప, మారెన్న, మల్లన్న, హుసేనప్ప యాదవ్, బసవరాజప్ప, తదితరులు పాల్గొన్నారు.

### 26న జరిగే ధర్నాను

# జయప్రదం చేయండి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రైతు కార్మికుల సమస్యలపై ఈ నెల 26వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో అఖిలపక్ష రైతు కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిందని అయినా బిజెపి పాత పద్ధతులను కొనసాగించడం వలన రైతులు కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాడు అనేక పోరాటాల ఉద్యమాలతో కార్మికుల సాధించుకున్న చట్టాలను లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను శ్రమదోపిడికి గురయ్యే విధంగా పెట్టుబడిదారులకు చేసే విధంగా చర్యలు చేపట్టిందని విమర్శించారు. 2021లో మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా లక్షలాదిమంది రైతాంగం పోరాడి నల్ల చట్టాలను వెనక్కి కొట్టారని అన్నారు ఆ సందర్భంగా రైతులకు అనేక వాగ్దానాలువాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడా కంపెనీలకు కార్పొరేట్ శక్తులకు 19.29 లక్షల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను మానుకొని కార్మికులకు కనీస వేతనాలు చట్టం ప్రకారం నెలకి 26,000 ఇవ్వాలని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపి రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని ఉపాధి కూలీలకు రోజు 600 ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని అన్నారు. 20వ తేదీ జరిగే ర్యాలీ ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పి సుధాకర్ మండల అధ్యక్షులు మధుసూదన్ సిఐటియు నాయకులు సుధాకర్ మాసం భాష తదితరులు పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబు

# ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు కర్నూలు హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర న్యాయ విభాగం సెక్రటరీ నాగముని, కల్లూరు టీడీపీ కన్వీనర్ పెరుగు పురుషోత్తంరెడ్డి అన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి స్వగృహంలో సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, పల్లె రఘునాథరెడ్డి, టీడీపీ నాయకులు వీరేంద్రకుమార్, శ్రీకాంత్, న్యాయవాదులు జగదీష్, అయ్యస్వామి పాల్గొన్నారు.



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం




మాట్లాడుతున్న అధికారులు

# ఘనంగా మత్స్యకార దినోత్సవం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని జడ్పీ సమావేశ హాల్‌లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం మత్స్యకారులకు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం మత్స్యకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, సహకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. గురువారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయలలోని వ్యాస్ ఆడిటోరియంలో జ్యువెలరీ షాపులు, షాపింగ్‌మాల్స్, లాడ్జిల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. కర్నూలు పోలీసులు పట్టణంలో ఏ విధంగా పనిచేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోనే ఇప్పటి వరకు రూ.11కోట్ల వరకు ప్రజలు సైబర్ నేరగాళ్ల బారినపడి మోసపోయారన్నారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నేరాల కట్టడికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కర్నూలు పట్టణంలో మరిన్ని సీసీ కెమెరాలు అమర్చేందుకు మున్సిపల్ శాఖ సహకారంతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో సీఐలు ప్రసాద్, కేశవరెడ్డి, అబ్దుల్‌గౌస్, మన్సురుద్దీన్, శివశంకర్, స్పెషల్‌బ్రాంచ్ ఎస్‌లు ఖాజావలి, హనుమంతయ్య, ఆయా షాపుల యాజమానులు పాల్గొన్నారు.

## క్రైం స్పాట్

# ఇద్దరు వ్యక్తులపై ఛీటింగ్ కేసు నమోదు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని గణేష్‌నగర్‌కు చెందిన సునంద అనే మహిళను సయ్యద్‌అబ్బాస్‌మియా, సయ్యద్‌అర్షద్ అనే వ్యక్తులు విల్లా కట్టిస్తామని చెప్పి రూ.40లక్షలు తీసుకొని మోసం చేయడంతో వారిపై ఛీటింగ్ కేసు నమోదు చేసినట్లు తాలూకా సీఐ శ్రీధర్ తెలిపారు. నగరంలోని సెయింట్‌జోసెఫ్ స్కూల్ వెనుక ప్రాంతంలో 2022 నుంచి ఇప్పటి వరకు అంచెలంచెలుగా రూ.40లక్షలు వసూళ్లు చేశారన్నారు. డబ్బులు లేవని, విల్లా కట్టించమని చెప్పడంతో సునంద స్థానిక తాలూకా పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువురు వ్యక్తులపై ఛీటింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మూగజీవాలను బలిగొన్న మానవమృగం

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన కమ్మరి శంకర్‌ఆచారి అనే వ్యక్తి గత నాలుగు సంవత్సరాల నుంచి గ్రామంలో ఉన్నటువంటి మూగ జీవాలకు విషంపెట్టి చంపడం చేస్తున్నాడని, అందులో భాగంగా దాదాపు 40 నుండి 60 వరకు మూగజీవాలు చనిపోయాయని గ్రామస్తులు పేర్కొన్నారు. అనంతరం కమ్మరి శంకర్‌ఆచారిని గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులు కమ్మరి శంకర్‌ఆచారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చాగలమర్రి,, మేజర్‌న్యూస్ :** మండలంలోని మద్దూరు మెట్ట సమీపంలో 40వ జాతీయ రహదారిపై రామయ్య డాభాసమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొక తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం చోటు చేసుకుంది. చిన్నబోధనం గ్రామానికి చెందిన చాకలి రాముడు, పెద్దబోధనం గ్రామానికి చెందిన అంజిలు ఇద్దరు మండలం లోని మద్దూరు గ్రామానికి చెందిన బంధువుల వివాహానికి ద్విచక్ర వాహనంలో వచ్చారు. అక్కడ వివాహం చూసుకుని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తూ అదుపు తప్పి డివైడర్‌ను డీ కొట్టింది. ఈ ప్రమాదంలో చాకలి రాముడు (33) అక్కడికక్కడే మృతి చెందగా,అంజీ తీవ్రం గాయపడ్డాడు. గాయపడిన అంజీని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్సకై కర్నూలుకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలి




మాట్లాడుతున్న సీఐ రామానాయుడు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని వన్‌టౌన్ సీఐ రామానాయుడు అన్నారు. గురువారం పాతనగరంలో ఉన్న చిత్తారివీధి కేశవరెడ్డి పాఠశాలలో విద్యార్థులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామానాయుడు మాట్లాడుతూ సెల్ వాడకం వల్ల ఉపయోగాలతోపాటు మోసపూరిత ప్రకటనలు వస్తుంటాయని, అలాంటి ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితులు చేసే కాల్స్‌కు రెస్పాండ్ కావద్దన్నారు. విద్యార్థిని రక్షణ కోసం ప్రత్యేకంగా దిశా యాప్ రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిరకాల కల నెరవేర్చిన సీఎంకు కృతజ్ఞతలు




మాట్లాడుతున్న రామక్రిష్ణ

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలులో శాశ్వత హైకోర్టు మెచ్ ఏర్పాటు చారిత్రక నిర్ణయం అని, రాయలసీమ వాసుల చిరకాల కల నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడకు రాయలసీమ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కురువ, కురువ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కె.రామక్రిష్ణ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. దీని వల్ల రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు సూర్యప్రకాష్, సుధాకర్, సాంబశివుడు, మహేష్ పాల్గొన్నారు.

# 104 సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్:** 104 సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పెద్దయ్య, కొండయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంత్రాలయం గ్రామ సర్పంచుకు వారు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలను చెల్లించాలని, 104 వ్యవస్థను ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 25నుంచి సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. 104 వాహనాలను నిలిపేస్తామన్నారు.

సూర్య



# చేపల ఉత్పత్తి పెంపుదలకు కృషి చేస్తాం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో చేపల ఉత్పత్తికి ఉన్నత ప్రమాణాలతో నివేదికలు సమర్పిస్తే నాబార్డుతో అనుసంధానం చేసి మరింత చేపల ఉత్పత్తి పెంపుదలకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా మత్స్యశాఖ జేడీ రాఘవరెడ్డి, బేస్త కుల సంఘ సభ్యులు, మత్స్యకారుల సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 124చెరువులు, ఐదు రిజర్వాయర్లలో చేపలు ఉత్పత్తి చేస్తున్నామని మరింత పెంపుదల మెరుగుపరిచేందుకు ఉన్నత ప్రమాణాలతో నివేదికలు సమర్పిస్తే నాబార్డుతో అనుసంధానం చేసి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. దేశ ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే మత్స్యశాఖ ప్రాముఖ్యత అధికంగా ఉందని రాష్ట్రంలో మన జిల్లా 12వ స్థానంలో ఉందన్నారు. రాయలసీమ ప్రాంతంలో రాయలసీమ ప్రాంతంలో ఆహారపు అలవాట్లలో చికెన్,



ప్రపంచ మత్స్యశాఖ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

మటన్ లాంటి అనారోగ్య ఆహారపు అలవాట్లలో మార్పు తీసుకుని వచ్చిన ఆరోగ్యాన్ని ప్రసాదించే చేపల వంటకాలు స్వీకరించేలా మత్స్యకార సంఘ నాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 45వేల హెక్టార్లలో 50వేల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతుందన్నారు. చేపల ప్రాసెసింగ్ చేసే యూనిట్ల స్థాపనకు కృషి చేయాలన్నారు. రకరకాల వంటకాలతో చేపల ఆహార పదార్థాలను సిద్ధం చేసి మార్కెటింగ్ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 71 మత్స్యశాఖ సొసైటీలు ఉన్నాయని ఇందులో ఉమెన్ కో ఆపరేటివ్‌సొసైటీలు కూడా ఉన్నాయని సభ్యులందరికీ చేపల ఉత్పత్తి, వంటకాలపై నైపుణ్యాన్ని ఇంకొంత మెరుగుపరుచుకుని మెరుగైన జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు చేపల ఉత్పత్తికి కార్యాచరణ ప్రణాళిక మాత్రమే కాకుండా వాటిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. జిల్లాలో చేపల ఉత్పత్తికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సమాచారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# జగన్ రాజకీయాలు మానుకొని ఇంట్లో కూర్చో

**– తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జగన్ రాజకీయాలు మానుకొని, పార్టీని రద్దు చేసుకొని ఇంట్లో కూర్చోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. అధికారం కోల్పోయిన జగన్‌కు మతిస్థిమితం కోల్పోయాడన్నారు. దీంతో సీఎం చంద్రబాబుపై పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారన్నారు. తన తండ్రి మరణిసేత శవాన్ని పక్కన పెట్టుకొని సీఎం పదవి కోసం సంతకాలు సేకరణ చేయించి శవరాజకీయాలు చేసిన నీవా జగన్ చంద్రబాబు గురించి మాట్లాడేది అని నిలదీశారు. గతంలో నీ చరిత్ర ఏమిటో, ప్రస్తుతం నీ స్థి ఏమిటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు.

# సురేష్‌బాబును యువత ఆదర్శంగా తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** 17ఏళ్లకే ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించిన సురేష్‌బాబును యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అన్నారు. గురువారం నగరంలోని కలెక్టరేట్ ఛాంబర్‌లో సురేష్‌బాబును కలెక్టర్ అభినందించారు. 17ఏళ్లకే సురేష్‌బాబు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడం సాహసమన్నారు. ఇలాంటి సాహసాలు మరిన్ని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలన్నారు.


సురేష్‌బాబును అభినందిస్తున్న జిల్లా కలెక్టర్

# గ్రామాలను సందర్శించిన ఎంపీడీవో


పర్యటిస్తున్న ఎంపీడీవో

**కల్లూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీవో జివిఎస్.రెడ్డి గురువారం పర్యటించారు. చెట్లామల్లాపురం, కొంగనపాడు గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో పనుల గుర్తింపు ప్రణాళిక భాగంగా సామాజిక చిత్రపటం, సీజనల్ మ్యాపులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# జియోట్యాగింగ్ తప్పనిసరి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లోని గృహాలకు జియోట్యాగింగ్ తప్పనిసరిగా చేయాలని ఎండీపీవో జివిఎస్.రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మార్కాపురం, బస్తిపాడు సచివాలయాలను ఎంపీడీవో తనిఖీ చేశారు. అటెండెన్స్, ఎన్‌పీసీఐ మ్యాపింగ్, జియోట్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. రికార్డులను పరిశీలించారు. పర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆధార్‌క్యాంపును సందర్శించారు. ఈ కార్యక్రమంలో బస్తిపాడు పంచాయతీ కార్యదర్శి భార్గవి, కె.మార్కాపురం సెక్రటరీ రోహిణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

# యాపర్లపాడు గ్రామానికి రోడ్డు వేయాలి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల పరిధిలోని యాపర్లపాడు గ్రామానికి రోడ్డు వేయాలని బీజేపీ అధికార ప్రతినిధి కొట్టె చెన్నయ్య గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో బస్సులు గాని, ఆటోలు గాని వెళ్లడం లేదన్నారు. దీంతో ఆ గ్రామ ప్రజలు రవాణా పరంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే అధికారులు, ప్రభుత్వం స్పందించి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు గ్రామస్తుల ఇబ్బందులను తొలగించాలని కోరారు.

# చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని డెమో శ్రీనివాసులు అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ పరిధిలోని 96వ సచివాలయం అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న నాలుగు రకాల వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. చిన్నారుల్లో శారీరక లోపాలను గుర్తించి, వారికి మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అలాంటి చిన్నారులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో చంద్రశేఖర్‌రెడ్డి, ఆరోగ్య విద్యాబోధకురాలు పద్మావతి, సచివాలయ ఆరోగ్య కార్యకర్త సుప్రియ, అంగన్‌వాడి టీచర్ అభిజమ్మ, ఆశాకార్యకర్త అనురాధ, ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## హైకోర్టు బెంచ్ ప్రకటనలపై

# న్యాయవాదుల్లో హర్షం

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడాన్ని కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం నాయకులు స్వాగతించారు. గత వైసీపీ ప్రభుత్వంలో కర్నూలు న్యాయరాజధానిగా ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేశారని, కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని చెప్పి బుధవారం మంత్రి మండలిలో తీర్మానం చేయడంతో గురువారం కర్నూలు న్యాయవాదులు సీఎం చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటు చేస్తే రాయలసీమ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు క్రిష్ణమూర్తి, రాష్ట్ర బార్‌అసోసియేషన్ నాయకులు రవి, జహంగీర్, న్యాయవాదులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయవాదులు

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి


వన్నూరప్ప

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి జరగుతుందని టీడీపీ మాలమహానాడు నాయకుడు హెబ్బటం వన్నూరప్ప అన్నారు. గురవారం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు,నవయువ నాయకుడు విద్యాశాఖమంత్రి నారాలోకేశ్,కూటమి ప్రభుత్వంతో రాలయసీమ ప్రజల కోరిక మేరకు కర్నూల్‌లో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారంగా అవ్వతాతలకు ఫించన్‌ను రూ. 4000 పెంచడం జరిగిందన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు సిలెండర్లు ఇస్తున్నారని, మిగిలిన పథకాలను త్వరలో అమలు చేస్తారని చెప్పారు.

## గ్రామ అభివృద్ధి పనులపై

# నేడు విచారణ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:** సమాచార హక్కు చట్టం రచ్చుమర్రి గ్రామ పంచాయతీ నిధులు 2019 సంవత్సరం నుండి నేటి వరకు జరిగిన వివిధ అభివృద్ధి పనుల విచారణకు ఆదోని డివిజనల్ పంచాయతీ అధికారి విచారణకు వస్తున్నట్లు ఆర్‌టిఐ జిల్లా లీగల్ అడ్వైజర్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019నుండి జరిగిన అభివృద్ధి పనులపై సమాచార చట్టం ద్వారా సమాచరం కోరగా, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ తప్పుల తడఖగా సమాచారం ఇవ్వడంతో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను కలిసి విచారణ చేయించాలని కోరగా, ఆయన స్పందించి ఆదోని డివిజనల్ పంచాయతీ అధికారికి విచారణ చేయాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

## ప్రపంచ టెలివిజన్ దినోత్సవం సందర్భంగా

# స్టీల్ ప్లేట్లు, వాటర్ ట్యాంక్ అందజేత

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** స్థానిక పొన్నాపురం కాలనీ ఎంపీపీ పాఠశాలలో ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన స్టీల్ ప్లేట్లు, స్టీల్ వాటర్ ట్యాంక్‌ను టీవీ టెక్నీషియన్ యూనియన్ సభ్యులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జి.రవికృష్ణ, ఎంఈవో బ్రహ్మం, రాం ప్రసాద్‌లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ కమ్యూనికేషన్ యొక్క కీలక మాధ్యమంగా టెలివిజన్ పాత్రను హైలైట్ చేయడానికి, ప్రపంచ అవగాహన, నిర్ణయం తీసుకోవడం, విద్యపై దాని ప్రభావాన్ని హైలైట్ చేయడానికి ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని ఏటా నవంబరు 21న జరుపుకుంటారని అన్నారు. అలాగే టీవీ ఎంత ముఖ్యమో టీవీని సరి చేయడానికి టెక్నీషియన్స్ కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన నంద్యాల టీవీ టెక్నీషియన్ యూనియన్ సభ్యులను అభినందించారు. మున్ముందు యూనియన్ సభ్యులకు తమ ఐఎంఏ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఎంఈవో బ్రహ్మం మాట్లాడుతూ తమ పాఠశాలకు సహాయం అందించిన యూనియన్ సభ్యులను అభినందించారు. ఎంఈవో రాం ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలకు టీవీ ఎంత ముఖ్యమో విద్య కూడా అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం100 మంది పిల్లలకు స్టీల్ ప్లేట్లు, స్టీల్ ట్యాంక్‌లను స్టేషనరీ ముఖ్యఅతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జయపాల్, జిల్లా అధ్యక్షులు కన్నయ్య, కార్యదర్శి శివ యాదవ్, కోశాధికారి వీర రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



స్టీల్ ప్లేట్లు అందజేస్తున్న ముఖ్య అతిథులు డాక్టర్ రవికృష్ణ, ఎంఈవోలు బ్రహ్మం, రాంప్రసాద్‌లు

## ప్రజలకు సేవ చేయడానికి ముందుంటా

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి ముందుంటానని కోడుమూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ఆదిమూలపు సతీష్ అన్నారు. నియోజకవర్గంలో గూడూరు మండల ఎంపీపీ భర్త ప్రతాప్‌రెడ్డి గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ కర్నూలు మెడికవర్ హాస్పిటల్‌లో అడ్మిట్ అయిన విషయం తెలుసుకున్న ఆదిమూలపు సతీష్ గురువారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ప్రతాప్‌రెడ్డికి మెరుగైన వైద్యసేవలు అందించాలని డాక్టర్లను సూచించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట గూడూరు జడ్పీటీసీ మౌలాలి, బడేసావ్, సుంకన్న, రాముడు ఉన్నారు.



ప్రతాప్‌రెడ్డిని పరామర్శిస్తున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్

## పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

### – కమీషనర్ రమేష్‌బాబు



మున్సిపల్ స్థల ఆక్రమణ దారులకు నోటీసులు ఇస్తున్న కమీషనర్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణ అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటున్న ప్రతి ఒక్కరిని ఖాళీ చేయించడం జరుగుతుందని, ఆక్రమించిన స్థలాన్ని ఖాళీ చేసి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ రమేష్ బాబు అన్నారు. గురువారం పట్టణంలోని పాతబస్టాండు, నేతాజి నగర్, పెద్దబజారు తదితర ప్రాంతాల్లో మున్సిపల్ స్థలంలో వ్యాపారులు చేసుకుంటున్న యజమానులకు ఖాళీ చేయాలని నోటీలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ పట్టణంలో చాలా మంది వ్యాపారులు వారి అంగళ్ళ ముందు ఉన్న మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకోవడం, కొందరు మున్సిపల్ స్థలంలోనే దుఖాణాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్దిలో భాగంగా వాటిని ఖాళీ చేయించి వాటి స్థానంలో గదులు నిర్మించి మున్సిపల్‌కు ఆదాయాన్ని పెంచడంతో పాటు పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరు గడువులోగా ఖాళీ చేసి మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. పట్టణ ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణాభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్, టిపిఓ రామకృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. గురువారం రహదారుల భద్రత కమిటీ అమలు కోసం గురువారం బిర్లాకాంపౌండ్, గాయత్రి ఎస్టేట్ క్యాంపు, కొండారెడ్డిబురుజు ప్రాంతాల్లో కమిషనర్ రహదారుల భద్రతా కమిటీతో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రహదారుల భద్రత కమిటీ ఆధ్వర్యంలో నగరానికి సంబంధించి 21నిర్మాణాలు తీసుకుందన్నారు. త్వరలో వాటిని పూర్తి చేసి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ మహేశ్వరరెడ్డి, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వరరెడ్డి, సిటీప్లానర్ ప్రదీప్‌కుమార్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, మనోహర్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ అంజద్‌బాష పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న కమిషనర్ ఎస్.రవీంద్రబాబు

### ఎస్సీ , ఎస్టీ, అట్రాసిటీ చట్టాలపై

## విద్యార్థులకు అవగాహన సదస్సు




**బేతంచర్ల మేజర్ న్యూస్:** బేతంచెర్ల మండలంలోని గోరుమానుకొండ సమీపాన గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో రాష్ట్ర సిఐడి శాఖ ఆదేశాల మేరకు సిఐడి సిఐ శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం ఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డోన్ ఆర్డిఓ నరసింహులు,డీఎస్పీ శ్రీనివాసులు, మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల వాసులు నేటికి కూడా జన జీవన స్రవంతికి ఆమడ దూరంలో ఉంటున్నారని,వారి హక్కులను ఎవరైనా భంగం కలిగించడం ,వారి హక్కులకు భంగం కలిగించిన చట్ట ప్రకారం ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణలో భాగంగా కేసులను నమోదు చేస్తామని అన్నారు. భౌతిక దాడులు,కులాల ప్రస్తావన, నివసించే ప్రాంతాలలో అడ్డగించడం, వారి భూముల ఆక్రమణ, దేవాలయాల్లోకి అడ్డుకోవడం,రెండు గ్లాసుల పద్ధతి వంటి అవమానకర ప్రవర్తనతో ఎస్సీ,ఎస్టీలను దూషించిన,అలాగే గిరిజన ప్రాంతాలలో,గిరిజనుల భూములు,గిరిజనులు కాకుండా గిరిజనేతర వ్యక్తులు,కొనుగోలు చేసినా,అట్టి వారిపై సైతం ఎస్సీ,ఎస్టీ యాక్ట్ ద్వారా కేసు నమోదు చేసే అవకాశం ఉందని అన్నారు.విద్యార్థులు చిన్నతనం నుండే చట్టం ముందు అందరూ సమానులే అనే అవగాహన కలిగి ఉండాలని,వ్యక్తిగత ద్వేషాలు దూషణలు వంటివి,చేయకుండా భవిష్యత్తులో తమ సహచరులతో స్నేహపూర్వకంగా ఉండాలని,తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని,వమ్ము చేయకుండా భావి భారత పౌరులుగా దేశ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం సిఐడి వారు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ సిఐడి అవగాహన సదస్సులో ఇంచార్జి తాహసిల్దార్ నాగమణి, ఎంపీడీవో ఫజల్ రహిమాన్, సీఐ డి.వెంకటేశ్వరరావు, సిఐడి సీఐ గిరిబాబు, ఎస్సైలు రమేష్ బాబు,మమత,ట్రైబల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఆఫీసర్ హుస్సేనయ్య, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, శ్రీనివాస్ నాయక్,ఎంఈఓ జి.సోమశేఖర్, ప్రిన్సిపల్స్ మరియదాస్,శ్రీనివాస్ గౌడ్,విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆహార విక్రయాల్లో

# నాణ్యత డొల్ల



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** కర్నూలు ప్రధాన నగరం తో పోటీపడుతూ ఓర్వకల్లు మండల పరిధిలోని గ్రామాలతో పాటు ప్రధాన జాతీయ రహదారి కి ఇరువైపులా రెస్టారెంట్లు ఫాస్ట్ ఫుడ్ , టిఫిన్ సెంటర్లు, మొబైల్ క్యాంటీన్ లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ వెలుస్తున్నాయి .పలురకాల పేర్లతో ఆహార ప్రియులను ఆకర్షిస్తూ నాణ్యతలేని ఆహారం భోజన ప్రియులకు అందించడం వలన ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా మండల వ్యాప్తంగా భోజనం టిఫిన్ హోటల్స్ అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ అనుమతులు మాత్రం పరిమితంగానే ఉన్నాయి. రద్దీ ఎక్కువగా ఉన్న హోటల్లు ఇదే అదునుగా భావించి ఇష్టానుసారంగా నాణ్యతలేని ఆహార పదార్థాలు విక్రయిస్తూన్నారు.

**ఆహార విక్రయాలకు అనుమతిలేవి**

ప్రస్తుతం మార్కెట్లో ఆహార పదార్థాల బిజినెస్ ఊపుఅందుకుంది. ఇదే అదునుగా ఆహార విక్రయదారులు అనుభవం లేని వంట చెఫ్ లను పెట్టుకొని పలు రెస్టారెంట్ హోటల్లు నిర్వహిస్తున్నారు. ఆహార పదార్థాలు విక్రయించే హోటల్లో రెస్టారెంట్లు పలు దుకాణాలకు ఆహారతనిఖీ అధికారి నుంచి అనుమతులు పొందాలి. అయితే ఈ అనుమతులకు విరుద్ధంగా కొందరు ఇష్టరాజ్యంగా ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని సంపాదనే ధ్యేయంగా నాణ్యతలేని పదార్థాలు విక్రయిస్తూ ప్రజారోగ్యాన్ని పక్కనపెట్టి జేబులు నింపుకుంటున్నారు. మండల వ్యాప్తంగా డాబాలు రెస్టారెంట్లు భోజన హోటల్లు టిఫిన్ సెంటర్లు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుంటే వీటిపైచర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఆహార విక్రయ కేంద్రాలకు నిబంధనలు ఇవే**

ఆహార పదార్థాలు విక్రయించే రెస్టారెంట్లకు భోజనం



హోటల్ లకు టిఫిన్ సెంటర్లకు కర్రీ పాయింట్లకు లైసెన్స్ ఆహారనాణ్యత తనిఖీ అధికారి నుంచి లైసెన్స్ పొందాలి. అధికారుల దాడుల్లో ఆహారవిక్రయ కేంద్రాలకు అనుమతులు లేకపోతే ముందుగా నోటీసులు జారీ చేయాలి ఆ తర్వాత కూడా అదే తీరు కొనసాగితేఆహార కేంద్రాలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి జరిమానా విధించాలి. ఏడాదికోసారి ఆహార నమూనాలు సేకరించి ల్యాబ్ లకు పంపించాలి. మండల వ్యాప్తంగా ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలలో నాణ్యత లోపంతో కూడిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్న అధికారులకు మాత్రం ఏమీ పట్టడం లేనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

- మండల వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా ఆహార విక్రయ కేంద్రాలు
- నిబంధనలకు నీళ్లు
- అధికారుల పర్యవేక్షణ కరువు

**ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షణ కరువు**

ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తూ ఆహారాలను విక్రయిస్తున్న విక్రయ దారులపై అధికారుల చర్యలు శూన్యమనిపిస్తుంది. కల్తీ ఆహార విక్రయం జరగకుండా తీసుకోవాల్సిన అధికారులు తమకు ఏమి పట్టినట్లు వ్యవహరిస్తుంటే కల్తీ రాకెట్లు రెచ్చిపోతున్నారు. కొన్ని హైవే డాబాల్లో హోటల్లో త్రాగే నీరు కూడా ఇవ్వకుండా మినరల్ వాటర్ బాటిల్లను విక్రయిస్తూ ప్రజల జేబుకు చిల్లు పెడుతు సొమ్ము చేసుకుంటున్నారు. ఆహార భద్రతా అధికారులు వారి పరిధిలో నిర్ణీత సంఖ్యలో ప్రజలు ఉపయోగించే నిత్యవసరాల్లో నాణ్యత ప్రమాణాలను తెలుసుకునేందుకు ఆహార నమూనాలను సేకరించి సేకరించిన నమూనాలను ల్యాబ్ లకు పంపించి వచ్చిన ఫలితాల ఆధారంగా విక్రదారులపై చర్యలు తీసుకోవాలి. అయితే ఈ తీరు ఆచరణలో మాత్రం శూన్యం అనిపిస్తుంది పర్యవేక్షించాల్సిన అధికారులే పట్టించుకోకుండా తూతూ మంత్రంగా మమ అనిపిస్తున్నారని అనుకుంటున్నారు. ఆహార భద్రతాధికారి పర్యవేక్షణ చేయాల్సి ఉండగా చూసి చూడనట్లు పోతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలి అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**ఆహార కల్తీ విచ్చలవిడిగా జరుగుతుంది**
**రాయలసీమ విద్యార్థి సంఘం నాయకులు రవీంద్రనాథ్**



ఎక్కడ చూసినా ఆహార కల్తి విచ్చలవిడిగా జరగడం వలన ప్రజలు వాటిని తిని అనారోగ్యానికి గురవుతున్నారని, కొన్ని హోటలలో మురిగిపోయిన కూరగాయలు వంటల్లో కలర్స్ విచ్చలవిడిగా వాడి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఆరోగ్యం నష్టం జేబులు ఖాళీ**
**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాగన్న**



నాణ్యతలేని ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యం నష్టం జరిగి దావఖానకు పోతే లక్షలు ఖర్చుపెట్టిన వైద్యం అందక జేబులు ఖాళీ అవుతున్నాయి.

# టీడీపీ సభ్యత్వం నమోదుతో భరోసా

**మాజీ కౌన్సిలర్ దాదా సాహెబ్**



సభ్యత్వం నమోదు చేస్తున్న మాజీ కౌన్సిలర్ దాదాసాహెబ్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదుతో కార్యకర్తలకు ఆర్థిక భరోసా లబ్ధి చేకూరుతుందని టీడీపీ 16వ వార్డు మాజీ కౌన్సిలర్, ఉర్దూ ఘర్ చైర్మన్ దాదా సాహెబ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక 16 వార్డులో బూత్ నంబర్ 159, 160లో దాదాపు 525కు పైగా టీడీపీ సభ్యత్వం నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దాదా మాట్లాడుతూ 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే రూ. 5లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని వార్డు ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జిలాని బాషా, మహేష్, మాబాషా పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్‌లో ప్రసవం

**ఉయ్యాలవాడమేజర్,న్యూస్:** ఇంజెడు గ్రామానికి చెందిన శివ సంజీవరాయుడు భార్య అంకాలమ్మ నిండు గర్భిణి గురువారం మధ్యాహ్నం ఆమెకు పురిటినొప్పులు రాగా 108 అంబులెన్స్‌లో ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తీసుకెలుతుండగా మార్గమధ్యంలో నొప్పులు అధికం కావడంతో 108 సిబ్బంది మురళీకృష్ణ, అంకాలమ్మ బంధవులతో కలిపి 108లోనే సురక్షితంగా ప్రసవం చేయించారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**ఉయ్యాలవాడమేజర్,న్యూస్:** పెట్రోల్‌బంకు యజమానులు నాణ్యతా ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి జిలాని బాష సూచించారు. గురువారం మాయలూరు హిందూస్థాన్ పెట్రోల్ పంపును స్థానిక తహశీల్దార్ శ్రీనివాసులతో కలిసి పరిశీలించారు. కొలతలు నాణ్యతా ప్రమానాలు సరిగా ఉన్నాయని వినయోగదారులకు కావాల్సిన మౌళిక వసతులు యాజమాన్యం కల్పించలేదన్నారు. నిబంధనలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలను కల్పించాలని ఆయన పంపు యజమాని శంకర్‌కు ఆదేశించారు. కార్యక్రమంలో వి.ఆర్.ఒలు దస్తగిరి, దాదా సాహేబ్ పాల్గొన్నారు.

# నందవరం ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు గురువారం నాడు ఆలయ అభివృద్ధి కొరకు ప్రొద్దుటూరు వాస్తవ్యులు కీ.శే యాడికి రాజగోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారు లు సాయితేజశ్వరీ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆలయ కార్యనిర్వహణ అధికారి మరియు అసిస్టెంట్ కమీషనర్ కామేశ్వరమ్మ , మాజీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డిల సమక్షంలో ఆలయ వేద పండితలకు 25వేల రూపాయల విరాళం అందజేశారు. ఆలయ నిత్యా న్నదాన సత్రానికి మరో 10116 రూపాయలు విరాళంగా అందించారు. ఆలయ అర్చకులు దాతలను సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఎక్సైజ్ పోలీసులు..బెల్టు పై లాఠీ తీశారా..?

★ ముగ్గురు మద్యం వ్యాపారులకు రిమాండ్
★ అక్రమ మద్యం వ్యాపారులను చితకబాదారా..!!
★ ఒకరిని ప్రభుత్వ వైద్యశాలకు తరలింపుపై ఆందోళన



అస్వస్థతకు గురి అయిన వ్యక్తిని వైద్యశాలకు తరలిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడ్డ మద్యం వ్యాపారులపై ఎమ్మిగనూరు ఎక్సైజ్ పోలీసులు బెల్టు నిర్వాహకులపై లాఠీ తీశారా.. ముగ్గురు వ్యక్తులు పట్టుబడితే ఒకరు పరారు అయ్యినట్టు తెలుస్తున్న నేపద్యంలో పోలీసులు లాఠీలకు పనిపెట్టారణే అరోపణలు వినిపిస్తున్నాయి.. ఇందులో ఓ ముద్దాయి తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెల్లినట్టు కొన్ని చిత్రాల ద్వారా స్పష్టం అవుతుంది.. వివరాల్లోకి వెళ్లితే నందవరం మండలం జగ్గాపురం గ్రామానికి చెందిన నాగార్జున, రంగన్న , హరికృష్ణలు అంతరాష్ట్ర మద్యం తరలిస్తుండగా నందవరం క్రాస్ రోడ్డు దగ్గర కాపుకాస్తున్న ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డారు.. ఇందులో ఓ ముద్దాయి హరికృష్ణ పరారు అయినట్టు సమాచారం. కర్ణాటక మద్యం 15 పెట్టెల్లో 1440 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు తరలిస్తుండగా పట్టుకున్నారు. వీరు మద్యం తరలిస్తున్న ద్విచక్రవాహనాలు అదుపులోకి తీసుకున్నారు. ఏపి 21ఎఫ్ 0417, ఏపి09కె 8117 నెంబరు గల బైకులను సీజ్ చేశారు. మద్యం విలువ దాదాపు రూ. 57, 600ఎస్ఐ ఇస్మాయిల్ ,హెడ్ కానిస్టేబుల్ గోపాల్ , కానిస్టేబుల్ కరుణాకర్‌లు పాల్గో న్నారు.



పట్టుబడ్డ మద్యంలో అధికారులు

ఉంటుం దని సిఐ రమేష్‌రెడ్డి వెల్లడించారు. ఇదిలా ఉండగా ఇందులో నింపదుతుడు అయిన నాగార్జున ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో కొట్టారన్న పుకార్లు శికారు చేశాయి.. అక్కడ ముద్దాయిని వైద్యశాలకు తరలిస్తున్న సమయంలో సంఘటన అనుమానాలను రేకెత్తించింది.. అక్రమ మద్యం వ్యాపారులపై ఎక్సైజ పోలీస్‌లు లాఠీ ఎత్తారా అంటూ ఆందోళన మొదలైంది.. వైద్యశాలలో కూడా కొద్దిపాటిగా బందువులను కలవర పెట్టింది.. దీంతో సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆందోళన చేపట్టారు. అక్రమ మద్యం పట్టిన వారిలో

**నాగార్జునకు అనారోగ్యంతో వైద్యశాలకు తరలించాం .. ఎక్సైజ్ సిఐ :** బుదవారం అర్ధరాత్రి కర్ణాటక మద్యం తరలిస్తున్న నందవరం మండలం జగ్గాపురం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకకోవడం జరిగిందన్నారు. వీరిలో నాగార్జున సరిగ్గా తినకుండా నీరసించి అస్వస్థతకు గురి కావడం జరిగిందని అందుకారణంగా వైద్యశాలకు తరలించడం జరిగింది అంటూ ఇందులో ఎలాంటి పోలీస్ ట్రీట్ మెంట్ ఇవ్వలేదని .. అవాస్థవం అంటూ ఎక్షైజ్ సిఐ రమేష్ రెడ్డి విలేఖర్లకు వివరణ అందించారు. కాగా ముగ్గురు ముద్దాయిలను రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు.

# "కొండల' వీరుడిని సత్కరించిన జిల్లా కలెక్టర్

**- 17 ఏళ్లకే ప్రపంచలో ఎత్తేన ఎవరెస్టు శిఖరంను ఎక్కేశాడు**
**- ఏషియన్ బుక్‌అఫ్ రికార్డులో తన పేరు నమోదు**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లకు చెందిన కొండల వీరుడు సురేష్‌ను గురువారం జిల్లా కలెక్టర్ రంజిత్బాషా శాలువ కప్పి, ప్రశంశాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. సరేష్ ఇంటర్మీడియట్ చదివే సమయం17 ఏళ్లకే ప్రపంచంలోని అతి ఎత్తైన పర్వతంఎవరెస్టు శిఖరంను అధిరోహించాడు. అలాగే ఆఫ్రికా ఖండంలోని ఎత్తైనా కిలిమంజర, పర్వతాన్ని, యూరప్ ఖండంలోనే ఎత్తేనా ఎల్బ్రూస్ పర్వతాన్ని ఆస్ట్రేలియాలో ఎతైన కొసియాజుకు పరప్తఅన్ని సౌత్ అమెరికాలోని ఎతైన అభింగువ పర్వతాంతో పాటు భారతదేశంలో దాదాపు అన్ని పర్వతాలను అదిరోహించినందుకు గాను సురేష్ పేరు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, అలాగే ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లిఖించారు. అందుకు గాను గురువారం జిల్లా కలెక్టర్ సురేష్ను సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తనకు మొదటి నుంచి సిల్వర్ జూబ్లీ పూర్వపు విద్యార్థల సం ఘం. డాక్టర్ నాగేంద్రజగన్, డాక్టర్ ఏఎస్కన్నా, ఎస్సీఎస్టీ ఛాంబర్ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాద్ అన్ని విదాల తనకు సహాకారం అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సురేష్ కుటుంబసభ్యులు సంబరాలు జరుపుకున్నారు.



# చిచ్చురేపుతున్న సీతారాముల ఆలయ నిర్మాణం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** అదొక ఫ్యాక్షన్ నేపథ్యం కలిగిన గ్రామం. ప్రస్తుతం ఆ గ్రామంలో ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితులు కనిపిస్తున్నాయి. రెండు వందల సంవత్సరాలు పైబడిన రామాలయాన్ని గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త రామిరెడ్డి తొలగించాడు. దేవాలయం పునః నిర్మాణం పేరుతో తొలగించి ఇప్పుడు సొంతంగా నిర్మాణ పనులను చేపట్టడాన్ని గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం రాంపల్లె గ్రామస్తులు గ్రామంలో చోటు చేసుకున్న పరిణామాలను పొందు పరుస్తూ జిల్లా కలెక్టర్‌కు, ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అధికార పార్టీ అండదం డలతోనే మొక్కు పేరుతో సొంతంగా నిర్మాణం చేపడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని భయం భయంగా గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్లితే ... మండల పరిధిలోని రాంపల్లె గ్రామంలో గ్రామ కంఠం స్థలంలో పురాతన సీతారాముల వారి దేవస్థానం ఉంది. కొన్ని సంవత్సరాల క్రితం సర్పంచ్ భర్త రామిరెడ్డి దేవాలయ పునః నిర్మాణం పేరుతో తొలగించారని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేకల రఘురామయ్య, తోపుల నరసింహుడు ఆరోపిస్తున్నారు. ఆలయ పునఃనిర్మాణం శంఖుస్థాపన రోజున అందరి భాగస్వామ్యంతో నిర్మాణం



భూమి పూజ చేస్తున్న గ్రామస్తులు (ఫైల్‌ఫోటో)

చేపడదామని తీర్మాణం చేసుకున్నా రు. ఆ మేరకు గ్రామస్తులు చందాలను వసూలు చేశారు. సుమారు రూ. 18 లక్షల వరకు చందాలు వసూలు అయినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. తాజాగా చందాల రూపంలో వచ్చిన నగదుతో కాకుండా సొంత డబ్బుతో రామి రెడ్డి నిర్మాణం చేపట్టారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మొక్కుకున్నానని, మొక్కు తీర్చు కుంటున్నానని చెబుతున్నట్లు గ్రామస్తులు వెల్లడిస్తున్నారు. మొక్కు తీర్చుకోవాలనుకుంటే సొంత స్థలంలో దేవాలయాన్ని నిర్మించి గ్రామానికి అప్పగించాలని గ్రామస్తులు చెబుతున్నారు. అలా కాకుండా గ్రామ కంఠంలో ఉన్న దేవాలయాన్ని తొలగించి సొంత డబ్బులతో కట్టడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. గ్రామానికి చెందిన ఆలయాన్ని ఒక వ్యక్తి ఎలా నిర్మిస్తే గ్రామ ప్రజల మనోభావాలు దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం



భూమి పూజ చేస్తున్న గ్రామస్తులు (ఫైల్‌ఫోటో)

చేస్తున్నారు. సొంత డబ్బులతో నిర్మాణం చేపడితే దేవాలయంపై అతనితోపాటు అతని కుటుంబ సభ్యుల పెత్తనంలోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్‌లోజరిగే పరిణా మాలు ఎలా ఉంటాయే తెలియవని చెబుతున్న గ్రామస్తులు అతని కుటుంబ సభ్యులు దేవాలయానికి తాళం వేస్తే సీతారాముల వారికి ధూప, దీప, నైవేద్యాల తోపాటు గ్రామస్తులకు దేవుని దర్శనం కరువయ్యే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. అదే జరిగితే గ్రామంలో శాంతి భద్రతలు ప్రమాదంలో పడే అవకాశం లేకపోలేదని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. ముందుగా గ్రామస్తులు నిర్ణయించిన దేవాలయ పునః నిర్మాణ కమిటి వేయకుండా రామిరెడ్డి నిర్మాణం చేపట్టడాన్ని గ్రామస్తులు తీవ్రంగా తప్పు పడుతున్నారు. గ్రామంలోని పురాతన దేవాలయాన్ని గ్రామస్తుల ప్రమేయం లేకుండా గ్రామస్తుల చందాలను వినియోగించకుండా పునః నిర్మాణం చేపట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు, ఎస్పీకి రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామ ప్రజల చందాలతో రామాలయ నిర్మాణం చేపట్టాలని గ్రామ స్తులు కోరుతున్నారు. గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విష యంపై ఎస్సై రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణం చేపడుతున్న రామిరెడ్డి గ్రామస్తులు అడిగిన వాటన్నింటికి సుముఖత వ్యక్తం చేశారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం సరిగ్గా లేనందున చందాలు వసూలు చేసేందుకు నెలరోజుల గడువు కోరారు. చందాలు రాసినది రూ. 18 లక్షలు అయినా ఇప్పటి వరకు వసూలు అయినది సుమారు రూ. 4లక్షలు మాత్రమే. ప్రస్తుత నిర్మాణంలో ఈ చందాలను కలుపుకొని కట్టేందుకు రామిరెడ్డి అంగీకరించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో రాజకీయం దురుద్దేశ్యంతో ఐయిదారు మంది నిర్మాణంపై అపోహలను కల్పిస్తున్నారు. దేవాలయం నిర్మాణం పూర్తయిన తర్వాత కమిటి వేసి అప్పగిస్తానని కూడా రామిరెడ్డి చెప్పారు. ఉత్తరోత్తర ఆ దేవాలయంపై తనకు కానీ తన కుటుంబ సభ్యులకు కానీ ఎలాంటి హక్కు లేకుండా రాత పూర్వకంగా రాసి ఇస్తానని చెప్పారు.

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

**పేదరికం - గణించే పద్ధతులు :**

❍ భారతదేశంలో పేదరికాన్ని ఈ క్రింది పద్ధతుల ద్వారా లెక్కిస్తారు.

1. తలల లెక్కింపు పద్ధతి (హెడ్ కౌంట్ రేషియో)
2. మానవ పేదరిక సూచిక
3. పేదరికపు వ్యత్యాసపు సూచీ (పావర్టీ గ్యాప్ ఇండెక్స్)
4. బహు పార్శ్వ పేదరిక సూచిక (మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్)
5. గిని సూచి
6. సేన్ సూచి
7. కనీస అవసరాల దృక్పథం (బేసిక్ నీడ్స్ అప్రోచ్)

**1. తలల లెక్కింపు పద్ధతి :(Head Count Ratio)**

❍ ఈ పద్ధతిని రూపొందించినవారు 'దండేకర్ మరియు రథ్'

❍ వీరి ప్రముఖ గ్రంథం : పావర్టీ ఇన్ ఇండియా

❍ నిరపేక్ష పేదరికాన్ని లెక్కించడానికి ఈ పద్ధతి ఉపయోగపడుతుంది.

❍ దీని ద్వారా మొత్తం జనాభాలో పేదవారి శాతాన్ని తెలుసుకోవచ్చు.

❍ దీనిని ఈ క్రింది సమీకరణం ద్వారా సూచించవచ్చు.

$H=Q/N\times100$

H=తలల లెక్కింపు

Q=పేదరికంలో ఉన్న ప్రజలు, N= మొత్తం జనాభా

**2.మానవ పేదరిక సూచిక (హ్యూమన్ పావర్టీ ఇండెక్స్)**

❍ మానవ పేదరిక సూచికను మానవ అభివృద్ధి రిపోర్టు, 1997 ప్రవేశపెట్టినది.

❍ ఇది హెచ్‌డిఐతో పోల్చితే వెనుకబడిన దేశాలలో లేమి యొక్క పరిధిని బాగా ప్రతిబింబించేదిగా పరిగణించబడింది.

❍ ఇది మానవ జీవితంలోని మూడు ముఖ్యమైన అంశాలలో లేమిపై దృష్టి పెడుతుంది. అవి 1) దీర్ఘాయువు, (2) పరిజ్ఞానం, (3) సరైన జీవన ప్రమాణం.

❍ సమాజంలో పేదరికపు తీవ్రతపై సమిష్టి అభిప్రాయానికి రావడం కోసం గుణాత్మక జీవనంలో వివక్షతకు సంబంధించిన వివిధ లక్షణాలన్నింటిని ఒక దగ్గర చేర్చి సంయుక్త సూచీని ఏర్పరిచారు. 2010 మానవాభివృద్ధి నివేదిక, మానవ పేదరికపు సూచీ స్థానంలో బహు పార్శ్వపు పేదరికపు సూచీ (మల్టీ-డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్-ఎమ్‌పిఐ)ని ప్రవేశపెట్టినది.

**3. పేదరికపు వ్యత్యాసపు సూచీ (పావర్టీ గాప్ ఇండెక్స్)**

❍ ఈ సూచీని ప్రపంచ బ్యాంక్ ఆర్థిక వేత్తలు గౌరవ్‌దత్ మరియు మార్టిన్ రావాలియన్‌లు రూపొందించారు. ఇది దారిద్ర్యరేఖకు, పేదరికపు అంతరం యొక్క నిష్పత్తి యొక్క సగటుగా నిర్వచించబడుతుంది.

❍ జాతీయ పేదరికపు రేఖ విలువకు, వివిధ రాష్ట్రాల్లోని సగటు నెలసరి తలసరి వినియోగ వ్యయానికి మధ్యగల వ్యత్యాసాన్ని బట్టి పేదరికపు సాంద్రతను తెలుసుకోవటానికి ఈ సూచీ తోడ్పడుతుంది.

❍ ఈ క్రింది సూత్రం ద్వారా పేదరికపు వ్యత్యాసపు సూచీని లెక్కించవచ్చు.

❍ పేదరికపు వ్యత్యాసం = (పేదరికపు గీత-పేదవాడి సగటు వినియోగవ్యయం)/ పేదరికపు గీత

**4. బహుపార్శ్వ పేదరిక సూచిక (MPI) :**

❍ దీనిని 2010లో ప్రవేశపెట్టారు.

❍ మానవ పేదరిక సూచిక స్థానంలో దీనిని ప్రవేశపెట్టారు.

❍ అత్యంత అణగారిన వర్గాలు కోల్పోయిన అంశాలను వివరించడానికి ఈ సూచీని ప్రవేశపెట్టారు. అంటే ఒకే సమయంలో బహు కారకాలను కోల్పోయిన కుటుంబాల అధ్యయనానికి ఈ సూచిక అవసరం.

❍ భారిత సూచికలలో ఎవరైతే కనీసం 33% కోల్పోతారో వారిని బహుపార్శ్వ పేదలుగా భావిస్తారు. ఇందులో 10 అంశాలు ఉంటాయి.

❍ యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ఆక్స్‌ఫర్డ్ పావర్టీ & హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్‌చే లెక్కించబడుతుంది.

❍ ముఖ్యంగా ఇది, ఆరోగ్యం, విద్య మరియు జీవన ప్రమాణం మొదలైన అంశాలలో ప్రజలు అనుభవించే తీవ్రమైన లేమిలను అంచనా వేసే అంతర్జాతీయ పేదరిక కొలమానం.

❍ ఎమ్‌పిఐ రిపోర్ట్ 2014 ప్రకారం అతిపేదరికం తీవ్రత కల్గిన రాష్ట్రం బీహార్

❍ ప్రపంచంలో తీవ్ర పేదరికపు దేశాలు : ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్.

**5. గిని సూచి (గిని-ఇండెక్స్) :**

❍ దీనిని ఇటలీ దేశస్థుడు 'గిని' 1905లో ప్రవేశపెట్టాడు.

❍ ఇతడు వ్రాసిన గ్రంథం : వేరియబిలిటి & మ్యూటబిలిటి

అదాయ అసమానతలను అంచనా వేయడానికి ఈ గుణకం తోడ్పడుతుంది.

❍ ఈ గుణకాన్ని బాగా అభివృద్ధి పరిచినది మాక్స్ ఓ లారెంజ్




❍ ఈ గుణకంలో సాపేక్ష పేదరికాన్ని అంచనా వేస్తారు.

❍ గిని సూచి ఆధారంగా మాక్స్ ఓ లారెంజ్ 'లారెంజ్ వక్రరేఖ'ను నిర్మించాడు.

❍ లారెంజ్ వక్రరేఖ ఒక ఆదాయ వాస్తవ పంపిణీ రేఖ.

❍ గిని సూచి విలువ 0-1 మధ్య ఉంటుంది.

❍ గిని ఇండెక్స్ విలువ '0' అయితే ఆదాయ అసమానతలు శూన్యం.

❍ గిని ఇండెక్స్ 1 అయితే 'ఆదాయ అసమానతలు అత్యధికం.

**6. సేన్ సూచి :**

❍ దీనిని అమర్త్యసేన్ ప్రతిపాదించాడు.

❍ పేదరికాన్ని అంచనా వేయడానికి దీనిని రూపొందించాడు.

❍ ఇది హెడ్‌కౌంట్ నిష్పత్తి, పేదరిక అంతర సూచిక మరియు గిని కో-ఎఫిషియంట్‌ను కలిగి ఉంటుంది.

❍ పేదరికం యొక్క పరిధి, తీవ్రత మరియు అసమానతలను సంగ్రహిస్తుంది.

❍ అమర్త్యసేన్ ఒక భారతీయ ఆర్థిక వేత్త. (పశ్చిమబెంగాల్)

❍ సంక్షేమ ఆర్థికశాస్త్రం మరియు సామాజిక ఎంపిక సిద్ధాంతానికి, సమాజంలోని అత్యంత పేదవ్యక్తుల సమస్యలపై అధ్యయనం చేసినందుకుగాను అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి 1998లో లభించింది.

❍ అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన మొదటి ఆసియావాసి, మొదటి భారతీయుడు.

❍ ఇతని ప్రముఖ గ్రంథాలు :

1. డెవలప్‌మెంట్ యాజ్ ఫ్రీడమ్
2. ద ఐడియా ఆఫ్ జస్టిస్
3. పావర్టీ & ఇనిక్వాలిటీ
4. ఛాయిస్ ఆఫ్ టెక్నిక్స్
5. ఐడెంటిటీ & వయోలెన్స్
6. పావర్టీ & ఫ్యామిన్స్
7. ద క్వాలిటీ ఆఫ్ లైఫ్
8. ఆన్ ఎకనామిక్ ఇనిక్వాలిటీ

**7. కనీస అవసరాల దృక్పథం :**

❍ అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) అభివృద్ధి చెందుతున్న దేశాలలో సంపూర్ణ పేదరికాన్ని కొలవడానికి 1976లో ప్రాథమిక అవసరాల (కనీస అవసరాల) విధానాన్ని ప్రవేశపెట్టింది.

❍ ఇది కొన్ని ప్రాథమిక అవసరాలను నెరవేర్చడానికి ప్రాధాన్యత ఇస్తుంది. అవి

1. ఆహారం
2. నీరు గాలి
3. ఆరోగ్యం
4. విద్య
5. ఆశ్రయం
6. దుస్తులు
7. ఉపాధి
8. నిర్ణయ భాగస్వామ్యం
9. రాజకీయ స్వేచ్ఛ
10. ప్రజా రవాణా
11. పారిశుద్ధ్యం
12. స్వావలంబన
13. స్వయం ప్రతిపత్తి
14. శాంతిభద్రతలు
15. రక్షణ
16. సామాజిక అవసరాలు
17. కమ్యూనికేషన్

**దాదాబాయి నౌరోజీ :**

❍ భారతదేశంలో పేదరికాన్ని మొదటిసారిగా అంచనా వేసాడు.

❍ ఇతని ప్రముఖ గ్రంథం : పావర్టీ & అన్ బ్రిటీష్ రూల్ ఇన్ ఇండియా

❍ జైలు ఖైదీల సగటు ఖర్చు (ఆహారానికి) ఆధారంగా పేదరికాన్ని అంచనా వేసాడు. కావున ఇతడు అంచనా వేసిన పద్ధతిని జైల్ కాస్ట్ మెథడ్ అంటారు.

**దండేకర్ మరియు నీలకంఠరాథ్ :**

❍ 'పేదరికపు గీత' భావనను పరిచయం చేసిన మొదటి ఆర్థికవేత్తలు.

❍ వీరి ప్రముఖ గ్రంథం : పావర్టీ ఇన్ ఇండియా

❍ పేదరికాన్ని అంచనా వేయడానికి నెలసరి తలసరి వినియోగ వ్యయాన్ని ప్రమాణంగా తీసుకున్నారు. తినే ఆహారంలో కేలరీస్ ఆధారంగా పేదరికాన్ని అంచనా వేసారు.

❍ ఒక వ్యక్తి రోజులో తీసుకునే ఆహారంలో కేలరీస్ విలువ 2250గా ఉండాలంటారు. దీనికోసం ఒక వ్యక్తి గ్రామీణ ప్రాంతాల్లో రూ. 15, పట్టణాల్లో రూ.22.50 నెలకు ఖర్చు చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు.

❍ మొదటిసారిగా కేలరీస్ ఆధారంగా పేదరికపు రేఖను అంచనా వేసారు. పేదరికాన్ని తలల లెక్కింపు నిష్పత్తి ఆధారంగా అంచనా వేసారు.

**బర్దన్ :**

❍ వ్యవసాయ కూలీల ధరల సూచీ ఆధారంగా పేదరికాన్ని లెక్కించాడు.

❍ ఇతను తలసరి వ్యయం రూ. 15/-లుగా తీసుకొని పేదరికాన్ని అంచనా వేసాడు. (1960-61 ధరల ఆధారంగా)

❍ 1967-68లో పేదరికం 54% ఉందని పేర్కొన్నాడు.

**మిన్హాస్ :**

❍ ఇతడు గ్రామీణ పేదరికాన్ని అంచనా వేయడంలో విశేష కృషి సల్పాడు.

❍ ఇతని ప్రముఖ గ్రంథం : ప్లానింగ్ & ద పూర్

❍ ప్రజల వార్షిక వ్యయం రూ. 240 (1960-61 ధర ప్రకారం)గా నిర్ణయించాడు.

❍ 1967-68లో 37.1% పేదరికపు రేఖ దిగువన వున్నారని పేర్కొన్నాడు.

**పి.డి. ఓజా :**

❍ ఇతను 1960-61 సంవత్సర ధరల ఆధారంగా పేదరికాన్ని అంచనా వేసాడు.

❍ తలల లెక్కింపు నిష్పత్తి ప్రకారంగా 2250 కేలరీల శక్తిని ప్రమాణికంగా తీసుకున్నాడు.

❍ తలసరి నెలసరి వ్యయం రూ. 15/-ను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు, పట్టణాలలో రూ.18/-గా తీసుకొని పేదరికాన్ని అంచనా వేసాడు.

❍ పేదరికపు శాతం 44 ఉన్నట్లుగా అంచనా వేసాడు.

**అహ్లూవాలియా అంచనా :**

❍ ఇతను 1960-61 సంవత్సర ధరల ఆధారంగా పేదరికాన్ని లెక్కించాడు.

❍ పేదరికాన్ని లెక్కించడానికి నెలసరి వ్యయం గ్రామాల్లో రూ.15/-గా, పట్టణాల్లో రూ.20/-లుగా తీసుకున్నాడు.

❍ ఇతని ప్రకారం పేదరికం 56.5%గా నమోదైంది.

**నేషనల్ ప్లానింగ్ కమిటీ అంచనా :**

❍ కమిటీ రూపకర్త సుభాష్ చంద్రబోస్ కాగా, అధ్యక్షులు నెహ్రూ.

❍ నెలసరి వ్యయం రూ.15/-నుండి రూ.20/- వరకు తీసుకొని దారిద్ర్యరేఖను నిర్వచించారు.

**ప్లానింగ్ కమిషన్ ఎక్స్‌పర్ట్ గ్రూపు అంచనా :**

❍ ఈ గ్రూపు ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో తలసరి సంవత్సర వ్యయం రూ.20/-లుగా, పట్టణ ప్రాంతాల్లో రూ.25/-లుగా తీసుకొని పేదరిక రేఖను అంచనా వేయబడింది.

**పేదరికం అంచనాలపై వివిధ కమిటీలు :**

**1. వై.కె. అలఘ్ కమిటీ :**

❍ ఈ కమిటీని 1977లో ప్లానింగ్ కమిషన్ ఏర్పాటు చేసింది.

❍ 1979లో తన నివేదికను సమర్పించింది.

❍ ఈ కమిటీ ఆధారంగా దేశంలో మొదటిసారిగా అధికారిక పేదరిక గణన ప్రారంభమైనది.

❍ పోషకాల అవసరాలు మరియు వినియోగ వ్యయం ఆధారంగా పేదరికాన్ని అంచనా వేసారు.

❍ ఒక వ్యక్తి తీసుకునే ఆహారంలో కింద తెల్పబడిన కాలరీస్ ఉండాలని సిఫార్సు చేసారు.

❍ గ్రామీణ ప్రాంతాల్లో 2,400 కేలరీలు.
పట్టణ ప్రాంతాల్లో : 2,100 కేలరీలు

❍ పేదరిక గీతను నిర్మించడానికి 1973-74ను ఆధార సంవత్సరంగా తీసుకున్నారు.

❍ నెలసరి వ్యయం గ్రామాలకు రూ.49. 09గాను, పట్టణ ప్రాంతాల్లో రూ. 54.64గా తీసుకొని పేదరిక రేఖను లెక్కించారు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

సూర్య



## కిశోర బాలికల బంగారు భవిష్యత్తుకు

# పునాదులు వేయండి

- బాల్య వివాహాలు చేస్తే కేసులు నమోదు
- బాలికల్లో ఉన్నత విద్యా ప్రమాణాలు పెంచాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :కిశోర వికాస కార్యక్రమం కింద బాలికల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి ఉన్నతస్థాయి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలోని కో ఆపరేటివ్ ఫంక్షన్ హాల్‌లో కిషోరి వికాస కార్యక్రమం కింద క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి ఇచ్చే జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ లీలావతి, డిఎల్‌డీఓ శివ నాగిరెడ్డి, డీవీఈఓ సునీత, స్త్రీ శిశు సంక్షేమ అధికారులు, ఎంపీడీఓలు, ఈఓఆర్డీలు, వైద్య సిబ్బంది తదితరులు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ కిశోరి బాలికలకు సరైన విజ్ఞానాన్ని అందించి బంగారు భవిష్యత్తుకు పపునాదులు వేసే గురుతర బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమం, వైద్య సిబ్బంది, పంచాయతీ, సచివాలయ వ్యవస్థ తదితర పెద్ద యంత్రాంగం ఉండి బాల్య వివాహాలు నిరోధించడంలో వెనుకబడి ఉన్నామన్నారు. బాల్య వివాహాల నియంత్రణలో రాష్ట్రంలో నంద్యాల జిల్లాను రెడ్‌మార్క్ చూపించడం బాధాకరమన్నారు. గత నాలుగు నెలల్లో ఒక్క బాల్య వివాహం జరుగుతున్నట్లు క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఎలాంటి సమాచారం లేదని కలెక్టర్ దృష్టికి వచ్చిన సమాచారంతోనే సిబ్బందిని అప్రమత్తం చేసి బాల్య వివాహాలను నిరోధించగలిగామంటే సిబ్బంది పనితీరు అర్థమవుతుందన్నారు. బాల్య వివాహాలు చేయవద్దని ఎంత కౌన్సిలింగ్ ఇచ్చినా వినే పరిస్థితిలో లేని తల్లిదండ్రులు, అత్తమామలపై కేసులు నమోదు చేయడంతో పాటు లక్ష రూపాయల అపరాధ రుసుము విధించే విషయాన్ని ఇదే వేదిక నుంచి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ ఆవేదనతో స్పష్టం చేశారు. జిల్లాలో సెక్స్ రేషియో కూడా తక్కువగా ఉందని ఆడపిల్ల అనితెలిస్తే అబార్షన్ చేయించే పరిస్థితికి వచ్చారని ఇందుకు సంబంధించి పూర్తిస్థాయి అవగాహన తల్లిదండ్రులలో కల్పించాలన్నారు. యుక్త వయస్సులో ఉండే అమ్మాయిలకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించే విధంగా బాధ్యతగా తీసుకుని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కలెక్టర్ సూచించారు. హైస్కూలు పిల్లలు సైతం చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణలో మాస్టర్ శిక్షకులచే మండలస్థాయి శిక్షకులు, క్షేత్రస్థాయి సిబ్బందికి సంపూర్ణ శిక్షణ ఇచ్చి గ్రామస్థాయిలో విస్తృతంగా తీసుకుని వెళ్లేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కిషోర బాలల పరిరక్షణపై ముద్రించిన పుస్తకాన్ని, గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు.



బాలల పరిరక్షణపై ముద్రించిన పుస్తకాన్ని, గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజకుమారి



హాజరైన సిబ్బంది, అధికారులు

---

# సంక్షేమ పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి

### – జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య

**కర్నూలు, మేజ ర్‌న్యూస్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య పర్కొన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేసీ బి.నవ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్యామల, మత్స్యకార సొసైటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి కోసం మంచి మార్కెటింగ్ సేవలు అందజేయడం జరుగుతుందని, మంచి లాభాలు ఆర్జించాలన్నారు. నాబార్డు ద్వారా కూడా రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం 48మంది మత్స్యకార కో–ఆపరేటివ్ సభ్యులకు రూ.12.85లక్షల మెగా చెక్కును అందజేశారు. అంతకుముందు చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధికారులు శ్యామల, సుశాంత్‌కుమార్, రామాంజనేయులు, సంధ్యారాణి, శేఖర్, మత్స్య సొసైటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




చెక్కులను అందజేస్తున్న దృశ్యం

---

# పత్తికొండలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలి

### – ఎమ్మెల్యే కె.ఈ శ్యాంకుమార్



సీవిల్ జడ్జికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్** : రెవిన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండ పట్టణంలో సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని **పత్తికొండ** ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రంగస్వామి పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలో వెనుకబడిన పత్తికొండ పట్టణంలో సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు లేకపోవడంతో న్యాయవాదులు, కక్షిదారులు, ప్రజలు దాదాపు 40కి.మీ., దూరంలో ఉన్న ఆదోనికి వెళ్లాల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం పత్తికొండ రెవిన్యూ డివిజన్‌కావడంతో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేష్, టీడీపీ రాష్ట్ర నాయకులు తుగ్గలి నాగేంద్ర, తిమ్మయ్య చౌదరి, న్యాయవాదులు బాలబాష, సుధాకృష్ణ, రాజశేఖర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

---

# ఎంపీ బైరెడ్డి చొరవతో తారురోడ్డుకు నిధులు మంజూరు

### – కపిలేశ్వరం నుంచి జానాలగూడెంకు తారు రోడ్డు
### – రూ.4.40కోట్ల నిధులు మంజూరు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం కోసం విలువైన, సారవంతమైన వ్యవసాయ భూములు, ఇల్లు త్యాగం చేసి సర్వం కోల్పోయి నల్లమల అరణ్యంలో కనీస వసతులకు దూరంగా జీవిస్తున్న అడవి బిడ్డలకు కనీసం రోడ్డు మార్గం ఏర్పాటు చేసి రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు ప్రసరింప చేసి చీకట్లో మగ్గుతున్న ఆ గ్రామాలకు బయటి ప్రపంచంలో అను సంధానం చేసేందుకు విద్యుత్ సరఫరా కోసం నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి శ్రమిస్తున్రాఉ. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం నల్లమల అరణ్యంలో బయటి ప్రపంచానికి దూరంగా బతుకుతున్న బలపాల తిప్ప, జానాలచెంచుగూడెం, సిద్దేశ్వరం, కపిలేశ్వరం గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు రూ.50లక్షలు, తారు రోడ్డు నిర్మాణం కోసం రూ.4.40కోట్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిధులు మంజూరు చేయించారు. కపిలేశ్వరం గ్రామం నుంచి సిద్దేశ్వరం, బలపాల తిప్ప, జానాలగూడెం వరకు 7.10కి.మీ దూరం వరకు 7.30మీటర్ల వెడల్పుతో మెటల్ రోడ్డు, వాటిపై 3.75మీటర్ల వెడల్పుతో బిటీ రోడ్డు నిర్మాణం. రోడ్డు పక్కన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ దీపాలు వేసేందుకు ఎంపీ బైరెడ్డి శబరి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి పీఎం జనజాతి ఆదివాసిన్యాయ్ మహా అభియాన్ పథకం ద్వారా, ట్రైబల్ గ్రూప్ ఆధ్వర్యంలో తారు రోడ్డుకు రూ.4.40కోట్లు, విద్యుత్ సరఫరాకు రూ.50లక్షలు మంజూరు చేయినట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.



ఎంపీ బైరెడ్డి చొరవతో జానాలగూడెంలోని తారురోడ్డుగా మారబోతున్న మట్టిరోడ్డు

---

# అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాలను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ తెలిపారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించి కేసు వివరాలను వెల్లడించారు. 21కేసుల్లో దొంగలింపబడిన రూ.41,11,800ల ప్రాపర్టీని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో 478.7గ్రాముల బంగారు అభరణాలు, రూ.8,04,000ల నగదు ఉందన్నారు. మొత్తం 13మంది దొంగలను అరెస్టు చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రాపర్టీ రికవరీలో ప్రతిభ చూపిన ఆదోని వన్‌టౌన్ సీఐ శ్రీరామ్, ఎస్‌ఐ రామస్వామి, పోలీసు సిబ్బందిని అభినందించి, రివార్డులు అందజేశారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

# సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** కర్నూలు హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబునాయుడుకు టీడీపీ జిల్లా న్యాయవాదులు ధన్యవాదాలు తెలిపారు. గురువారం జిల్లా టీడీపీ కార్యాలయం ఎదుట సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కర్నూలుకు న్యాయరాజధాని అంటూ జిల్లా ప్రజలను అన్యాయం చేసిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు ఆమోదం తెలపడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ నాయకులు కేఈ జగదీష్, ఆకెపోగు ప్రభాకర్, దాసెట్టి శ్రీనివాసులు, చంద్రశేఖర్, శ్రీనివాసభట్టు, ఎల్‌వి.ప్రసాద్, గణేష్‌సింగ్, క్రిష్ణమూర్తి, మాదన్న, రవిగువేరా, మురళీమోహన్, గోవిందరాజులు పాల్గొన్నారు.

# శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో జన్ జాతీయ గౌరవ్ వర్ష్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో జన్ జాతీయ గౌరవ్‌వర్ష్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎల్.ఎన్.రెడ్డి, కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ రామకృష్ణ, డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, కార్యదర్శి విజయకుమారి, ఎస్టేట్ మేనేజర్ ప్రగతిరెడ్డి, ఉపాధ్యాయులు విజయ్ కాంత్, శ్రావణకుమారి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. బిర్సా ముండా జయంతి సందర్భంగా జనజాతీయ గౌరవ్ దివస్ జరుపుతున్నట్లు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పేర్కొంది. బిర్సా ముండా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త. ఈసందర్భంగా కళాశాల వద్ద మొక్కలు నాటారు.




మొక్కలు నాటుతున్న హేమంత్‌రెడ్డి, ప్రగతిరెడ్డిలు